(సమగ్ర తెలుగు దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY



ప్రజావేదిక విలేకరులు ప్రజావేదిక

కావలెను

అనతికాలంలోనే అశేష ప్రజాదరణ పొందుతున్న నెం1 తెలుగు డిజిటల్ దిన పత్రిక ప్రజావేదిక

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో నియోజకవర్గాల వారిగా ఆర్.సి ఇంచార్జిలు

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సెల్ నెం. 9848895405



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 214 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 13-10 - 2025 పేజీలు : 6

Digital Edition


## జేడీయూ, బీజేపీ చెరో 101 స్థానాల్లో పోటీ

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కుదిరిన ఎన్‌డీఏ సీట్లు పంపకం

ఎల్‌జేపీకి 29, ఆర్‌ఎల్‌ఎం, హెచ్‌ఎఎంలకు చెరో ఆరు స్థానాలు

సీట్ల పంపకాలపై నేడు ప్రతిపక్ష పార్టీల సమావేశం


7లో




## కలైమామణి సాయిపల్లవి

సీఎం స్టాలిన్ చేతుల మీదుగా కలైమామణి పురస్కారం అందుకున్న సాయిపల్లవి

కళాకారులకు కలైమామణి పురస్కారాల ప్రధానం

90 మంది కళాకారులకు పురస్కారాలు

పురస్కారాలు అందుకున్న వారిలో సూర్య, విక్రమ్ ప్రభు తదితరులు




2లో.


## ఈతకెళ్లి మృత్యుఒడికి

బాపట్ల జిల్లా వాడరేవు తీరంలో విషాదం

అలల తాకిడికి కొట్టుకుపోయి ముగ్గురు మృతి

మృతులు అమరావతి 'విట్' విద్యార్థులు

అక్కడే మరో ఘటనలో ఇంకో ఇద్దరు గల్లంతు



చీరాల,,అక్టోబర్ 12,

వారాంతపు సెలవు కావడంతో స్నేహితులతో సరదాగా గడిపేందుకు సముద్ర తీరానికి వెళ్లారు. ఉత్సాహంగా సముద్రంలో మునుగుతూ కేరింతలు కొడుతున్నారు. ఈ క్రమంలో వచ్చిన రాకాసి అల వారి ఆనందాన్ని మింగేసి.. మృత్యుఒడికి చేర్చింది. మిగతా 2లో...



# గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా వైజాగ్..

## విశాఖలో ఏఐ డేటా సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన

ప్రముఖ సంస్థ సిఫీ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు నిర్మాణం

రెండు దశల్లో రూ.1500 కోట్ల భారీ పెట్టుబడి

సుమారు వెయ్యి మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు

నగరంలో తొలి ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు

విశాఖ ,అక్టోబర్ 12,

విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ రోజు శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్ 3లో మిగతా 2లో...





## సుంకాలపై భయపడం

అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది

: అధిక సుంకాలపై చైనా మండిపాటు


బీజింగ్ : తమ ఉత్పత్తులపై మరో వంద శాతం సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా మండిపడింది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఆరోపిస్తూ దాని ఉడత ఊపులకు భయవపడే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. మిగతా 2లో...

## తగ్గుతున్న జననాలు..

ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు

2023లో 2 లక్షలకు పైగా తగ్గిన జననాల నమోదు

కేంద్ర హోంశాఖ సీఆర్ఎస్ 2023 నివేదిక వెల్లడి




2లో.



## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు : మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య

ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ


2లో.

## కల్తీ మద్యం నివారణకు సిట్

కల్తీ మద్యం నియంత్రణకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'

ఫిర్యాదుల కోసం 14405 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

శవ రాజకీయాలు, దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు తీవ్ర హెచ్చరిక




2లో.


## ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు దామోదర్ రెడ్డి పేరు

- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

సూర్యాపేట,అక్టోబర్ 12,

తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ–2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో...



## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్

కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ

రెండేళ్లలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్

ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి

బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

అక్టోబర్ 12,

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, మిగతా 2లో...

## పుంజుకున్న రియల్ రంగం

రాష్ట్రంలో నిర్మాణ రంగ వృద్ధిరేటు

11.97 శాతం పెరుగుదల

మూడు నెలల్లో ఏఐ సిటీకి భూమి పూజ

: ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




7లో.

ప్రజావేదిక PRAJA VEDICA TELUGU DAILY

సోమవారం
13 అక్టోబర్ 2025

# గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా వైజాగ్..

(మొదటి పేజి తరువాయి)
సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు.

**మంగళవాయిద్యాలతో మంత్రికి స్వాగతం..**

మధురవాడలోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు మంగళవాయిద్యాలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు.

**గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ..**

ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాకతో భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకుంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో సిఫీ సంస్థ రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది.

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా సీనియర్ నేతల హాజరు..**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులో పాటు సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్ తో పాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరీంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

(మొదటి పేజి తరువాయి)
లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే...!**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు.

బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# కల్తీ మద్యం నివారణకు సిట్

అమరావతి,**అక్టోబర్ 12,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్తీ మద్యం.. వైసీపీ ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఓ వైపు గంజాయ్, మరోవైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారని సీఎం మండిపడ్డారు. జగన్ నేతృత్వాన వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాల్ని గుర్తు చేసే ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి. కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ, గత పాలకులు నేర సామ్రాజ్యం సృష్టించారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కల్తీ మద్యం నివారణకు సిట్, గంజాయ్ నివారణకు ఈగల్ బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేశామని చంద్రబాబు చెప్పారు. ఇంత చేస్తున్నా కొందరు కాదని బరితెగిస్తే చూస్తూ ఊరుకుంటామా? అని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్థులు ఏ ముసుగులో వచ్చినా కట్టడి చేసి తీరుతామన్నారు. ఎంతటి వారైనా, ఎవరైనా ఉపేక్షించేది లేదని.. కల్తీ మద్యం నివారణ దిశగా ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను అందుబాటులోకి తెచ్చామని చంద్రబాబు తెలిపారు. ప్రతీ మద్యం బాటిల్‌పై ఉండే లేబుల్‌ని స్కాన్ చేయటం ద్వారా మద్యం నాణ్యత తెలుసుకునేలా యాప్ రూపకల్పన చేశామని చంద్రబాబు వెల్లడించారు. వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఉత్తమ విధానాలు అందుబాటులోకి తెచ్చామన్నారు చంద్రబాబు.'రాజకీయ ముసుగు తొడుక్కొని నేరాలు చేయాలని చూస్తున్నారు. నా దగ్గర అలాంటి వాళ్ల ఆటలు సాగవు. నకిలీ మద్యంపై సిట్ ఏర్పాటు చేస్తున్నాం. నకిలీ మద్యం తయారీకి చెక్ పెట్టేందుకు టెక్నాలజీ తీసుకువస్తున్నాం. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ అందుబాటులోకి తెస్తున్నాం. మద్యం నాణ్యత తెలుసుకునేలా యాప్ ఏర్పాటు చేస్తున్నాం. హెలోగ్రామ్ స్కాన్ చేస్తే బ్యాచ్ నంబర్, మద్యం క్వాంటిటీ, ధరలు వంటి పూర్తి వివరాలు వస్తాయి' అని చంద్రబాబు అన్నారు.

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. లిక్కర్ అంశంతో సహ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చంద్రబాబు మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించి లీగలైజ్ చేసింది. గంజాయిని వాణిజ్య పంటగా భావించి గత పాలకులు పండించారు. గంజాయి సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించాం. గత ప్రభుత్వంలోని పెద్దలు.. తమకు సంబంధించిన మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలను హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు.

గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం. విచారణ జరుగుతోంది. మద్యం విషయంలో కొందరు ఇంకా కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం.. ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.. కంట్రోల్లో పెడతాం. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం.. ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకోడానికి చాలా మంది ప్రయత్నించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బెస్ట్ మద్యం పాలసీ తెచ్చాం' అని చంద్రబాబు అన్నారు.

'శవరాజకీయాలు చేయటంలో ఆరితేరిన వారు కుట్రలకు యత్నిస్తున్నారు. తండ్రి చనిపోతే ఆ శవం నుంచే రాజకీయం మొదలుపెట్టిన వారు బ్లూ మీడియాని అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారాలకు తెరలేపారు. రాజకీయం కోసం ఎలాంటి కుట్రలు పన్నినా ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ విశ్వసనీయత ఎవరు దెబ్బతీయాలని చూసినా చూస్తూ ఊరుకోం. ఎక్సైజ్ అధికారులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయకుంటే ఇబ్బందులు పడతారు. అస్తవ్యస్తం చేసిన శాఖను సమగ్ర ప్రక్షాళన దిశగా ముందుకెళు_న్నాం. ప్రభుత్వ చర్యల్ని పరీక్షిద్దామని అనుకుని బలిపశువులు కావొద్దు' అని చంద్రబాబు హెచ్చరించారు.

# సుంకాలపై భయపడం

ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీజింగ్‌తో కలిసి నడవా లని అనుకుంటే ఈ విధంగా తరచూ బెదిరింపులకు దిగడం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. చైనాపై అధిక సుంకాలు విధిస్తానంటూ ప్రతి సంద ర్భంలోనూ హెచ్చరించడం సరికాదని చెప్పారు.

రేర్ ఎర్త్ ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు

ట్రంప్ తాజా ప్రకటనతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 130 శాతానికి చేరాయి. ట్రంప్ చర్యకు ప్రతిగా చైనా కూడా రేర్ ఎర్త్ పరికరాలు, వాటికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంపై తాజాగా ఎగుమతి ఆంక్షలు విధించింది. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. వీటిని ఎగుమతి చేయాలని అనుకునే వారు విధిగా ప్రత్యేక లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. అమెరికా చర్యకు ఈ ప్రతి చర్య అవసరమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా కనుక సుంకాలపై పట్టు వీడని పక్షంలో తమ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.అమెరికా చర్యలు చైనా ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని, రెండు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బ తీస్తాయని చెప్పింది. మాడ్రిడ్‌లో వాణిజ్య చర్చలు జరిగినప్పటి నుంచీ తమపై అమెరికా నిరంతరాయంగా ఆంక్షలు విధిస్తూనే ఉన్నదని ఆరోపించింది. 'మేము జగడాన్ని కోరుకోవడం లేదు. అలాగని పోరుకు భయపడేదే లేదు' అని తేల్చి చెప్పింది. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ఏకపక్ష వాణిజ్య ఆంక్షలకు స్వస్తి చెప్పాలని చైనా ఎప్పటి నుంచో కోరుతున్నప్పటికీ అమెరికా దానిని పెడచెవిన పెడుతోంది.అమెరికా, చైనా మధ్య వివాదానికి ప్రధాన కారణం రేర్ ఎర్త్ ఖనిజాలు. సెమీకండక్టర్లు, విద్యుత్ వాహనాలు, రక్షణ పరికరాల ఉత్పత్తికి ఇవి అత్యవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే జెట్ ఇంజిన్ల నుంచి రాడార్ వ్యవస్థల తయారీ వరకూ రేర్ ఎర్త్ ఖనిజాల అవసరం ఉంటుంది. ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు వంటి వినియోగ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకీ ఇవి అవసరమే. ప్రపంచ రేర్ ఎర్త్ మైనింగ్‌లో చైనా వాటా సుమారు 70 శాతం. ప్రపంచ రేర్ ఎర్త్ ప్రాసెసింగ్‌లో సైతం 90 శాతం వరకూ చైనాదే ఆధిపత్యం.చైనాపై సుంకాలు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో ఈ ఏడాది ప్రారంభంలో రేర్ ఎర్త్ ఎగుమతులను బీజింగ్ నిలిపివేసింది. సంప్రదింపుల నేపథ్యంలో అవి తిరిగి ప్రారంభమయ్యాయి. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఎగుమతులపై తాజాగా నియంత్రణలు విధించామని, వీటిని నిషేధంగా చూడకూడదని చైనా వాణిజ్య శాఖ తెలిపింది. ప్రమాణాలను పాటించే ఎగుమతులకు అనుమతులు కొనసాగుతాయని చెప్పింది.

# కలైమామణి సాయిపల్లవి

చెన్నై **అక్టోబర్ 12,**

కళారంగంలో విశేష కృషి చేసిన ప్రతిభావంతులను తమిళనాడు ప్రభుత్వం సత్కరించింది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను "కలైమామణి" పురస్కారాలను ప్రదానం చేశారు.మొత్తం 90 మంది కళాకారులు వివిధ విభాగాలలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. 2021 సంవత్సరానికి గాను నటనా విభాగంలో ప్రముఖ నటి సాయిపల్లవి ఈ పురస్కారానికి ఎంపిక కాగా, ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా ఆమెకు అవార్డును అందజేశారు.అలాగే, నటులు ఎస్.జే. సూర్య, విక్రమ్ ప్రభు తదితరులు కూడా పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. సంగీతం, నృత్యం, నాటకం, సినిమా వంటి విభాగాల్లో విశేష కృషి చేసిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి సత్కరించింది.కలైమామణి పురస్కారం తమిళనాడులో కళారంగానికిచ్చే అత్యున్నత గౌరవంగా పరిగణించబడుతుంది. ఈ పురస్కారాల ద్వారా కళా సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుతున్న జననాలు..

## ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు

## 2023లో 2 లక్షలకు పైగా తగ్గిన జననాల నమోదు

## కేంద్ర హోంశాఖ సీఆర్ఎస్ 2023 నివేదిక వెల్లడి

దేశంలో జననాల నమోదు గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. 2022 సంవత్సరంతో పోలిస్తే 2023లో రెండు లక్షలకు పైగా జననాలు తక్కువగా నమోదయ్యాయి. గత ఐదేళ్ల కాలంలో జననాల నమోదు తగ్గడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇదే సమయంలో మరణాల నమోదులో స్వల్ప పెరుగుదల కనిపించింది. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) విడుదల చేసిన 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) 2023' నివేదికలో ఈ కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఈ నివేదిక ప్రకారం 2023లో దేశవ్యాప్తంగా 2.52 కోట్ల జననాలు నమోదయ్యాయి. ఇది 2022లో నమోదైన జననాలతో పోలిస్తే 2,32,094 (0.9 శాతం) తక్కువ. దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతోందనడానికి ఇది ఒక సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు, 2023లో మొత్తం 87 లక్షల మరణాలు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే ఇది కేవలం 9,749 (0.1 శాతం) మాత్రమే ఎక్కువ కావడంతో, మరణాల సంఖ్య దాదాపు స్థిరంగా ఉన్నట్లేనని నివేదిక స్పష్టం చేసింది.ఈ నివేదికలో మరికొన్ని ఆందోళనకరమైన అంశాలు కూడా ఉన్నాయి. దేశంలో ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో జరిగే ప్రసవాల శాతం క్రమంగా తగ్గుతోంది. 2022లో ఇది 75.5 శాతంగా ఉండగా, 2023 నాటికి 74.7 శాతానికి పడిపోయింది. కరోనా మహమ్మారికి ముందు ఇది 80 శాతానికి పైగా ఉండేది.

అలాగే, సరైన సమయంలో వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. 2022లో ఇలాంటి మరణాలు 50.7 శాతంగా నమోదు కాగా, 2023లో ఆ సంఖ్య 53.4 శాతానికి పెరిగింది. కరోనాకు ముందు ఈ తరహా మరణాలు 40 శాతం లోపే ఉండటం గమనార్హం. ఈ గణాంకాలు దేశ ఆరోగ్య వ్యవస్థ పనితీరుపై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

# ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు దామోదర్ రెడ్డి పేరు

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్‌డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు.దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు.

ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఈతకెళ్లి మృత్యుఒడికి

(మొదటి పేజి తరువాయి)
వేర్వేరుగా జరిగిన రెండు ఘటనల్లో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులు మరణించగా.. మరో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు తీరప్రాంతంలో ఆదివారం ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. అమరావతిలోని విట్ కళాశాలకు చెందిన బి.సాయి మణిదీప్ (20), వంగల శ్రీసాకేత్ (20), పెంటెల జీవన్ సాత్విక్ (20) మరో నలుగురు మిత్రులతో కలిసి ఆదివారం బస్సులో వాడరేవు తీరానికి వచ్చారు. సాయంత్రం వరకు సరదాగా గడిపారు. మణిదీప్ సముద్రంలో ఈతకొట్టే క్రమంలో లోతుకు వెళుతుండగా.. అప్పటికే పలుమార్లు కేకలు వేసిన శ్రీసాకేత్, సాత్విక్.. మణిదీపను వెనక్కు తెచ్చేందుకు వెళ్లారు. ఆ సమయంలో అలల తాకిడికి మణిదీప్ కొట్టుకుపోతుండగా కాపాడేందుకు ప్రయత్నించిన ఇద్దరు మిత్రులు కూడా గల్లంతయ్యారు. వారి కోసం గజ ఈతగాళ్లు, మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాసేపట్లోనే అక్కడికి సమీపంలోని ఒడ్డుకు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. మరణించిన ముగ్గురూ హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు వేటపాలెం మండలం వడ్డె సంఘం గ్రామానికి చెందిన కుంచన షారోన్ (18) రాజమండ్రిలోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన కోట గౌతమ్ (16) చీరాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఇద్దరూ కలిసి ఆదివారం వాడరేవు తీరానికి వచ్చారు. సరదాగా సముద్రంలోకి దిగి అలల తాకిడికి గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు

## : మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు.ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, "బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి" అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.

ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు.కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్‌కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## సుర్దేపల్లి స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్ రావు.సస్పెన్షన్



ఖమ్మం నేలకొండపల్లి అక్టోబర్ 11 ప్రజా వేదిక న్యూస్

నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచే స్తూ, ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యుటేషన్ పై పనిచేస్తున్న టి. లక్ష్మణ్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శనివారం ఉత్తర్వు లు జారీచేశారు. టి. లక్ష్మణావు, తన హెడ్క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని క్రాకర్స్ దుకాణానికి వెళ్లి, ఇతరులతో కలిసి వాగ్వావాదం చేయటంతో పాటు, అసభ్యపదజాలంతో దూషించి, సీసీ టీవీ కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై కొణిజర్ల పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదైందని. ఆమె తెలిపారు. రూల్స్కు విరుద్ధంగా ప్రవర్తించినందు కు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు..

## అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదానం

అనంతగిరి అక్టోబర్ 12 ప్రజావేదిక ప్రతినిధి :



తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ఆరవ (6) రోజు న సుమారుగా 300 మంది స్వాములు భిక్ష స్వీకరించినారు.. కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి,గాదం లింగయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, యరసాని రవి, వట్టి కృష్ణయ్య, కతిమాల మధు,అల్లెబోయిన రాము,గాదం శ్రీను, సి హెచ్ రామకృష్ణ, తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు స్టీల్ ప్లేట్లు గ్లాసుల పంపిణీ



అనంతగిరి అక్టోబర్ 12 ప్రజావేదిక ప్రతినిధి

మండలం మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ఆయ్యప్ప స్వామి మాలధారణ చేసిన 50 మంది భక్తులకు భోజన ప్లేట్లు, గ్లాసులను మాజీ సర్పంచ్ లు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు,ధర్మపత్ని రూపా లు ఆధ్యాత్మిక వాతావరణంలోపంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత తో పాటు నిర్దేశించుకున్న పనిని సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు సుమారు?5,000/- విలువైన ప్లేట్లు, గ్లాసులు భక్తులకు అందజేశారు.భక్తి, సేవ, దాతృత్వం కలిగిన వారిని గ్రామ ప్రజల ప్రశంసించారు.

## బీసీ అన్ని పార్టీ నాయకులు 14వ తేదీన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలి: వరిపల్లి అనిల్ కుమార్, టి ఆర్ పి రాష్ట్ర యువ నాయకులు

హైదరాబాద్ అక్టోబర్ 12 ప్రజావేదిక న్యూస్ :



తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా, 14వ తేదీన నిర్వహించబడుతున్న బీసీ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన నాయకులు తమ పార్టీ వైఖరిని పక్కన పెట్టి ఒకే వేదికపై నిలబడి మద్దతు తెలపాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న డిమాండ్ ప్రజల మనసులోని నినాదం. ఈ బంద్ రాజకీయ ప్రయోజనం కోసం కాదు ు బీసీ వర్గం కోసం, సమాన హక్కుల కోసం. అందువల్ల అన్ని పార్టీలు, ముఖ్యంగా బీసీ నాయకులు, ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం ద్వారా తమ వర్గం పట్ల బాధ్యత చూపాలి” అని అన్నారు.అలాగే, బంద్ రోజున బీసీ యువత, విద్యార్థులు, సంఘాలు, ప్రజా ప్రతినిధులు సమైక్యంగా పాల్గొని శాంతియుతంగా మన ఐక్యతను చూపించాలని అనిల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# రోజురోజుకు రెచ్చిపోతున్న గంజాయి బ్యాచ్





**సుమారు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల విలువ గల 222 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ మరియు అశ్వారావుపేట పోలీసులు**

అశ్వారావుపేట అక్టోబర్ 12 ( ప్రజావేదిక ) ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉదయం 08:30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పేపర్ బోర్డు సమీపం లోని జంగారెడ్డి గూడెం రోడ్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖిలు చేస్తుండగా అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపు నకు పారిపోతున్న స్విఫ్ట్ డిజైర్ కారును వెంబడించి కొద్ది దూరంలో ఆపి విచారించగా హైదరాబాద్ కు చెందిన 1)ఊంగరాల సరిన్ కుమార్ (2)బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్లు ట్రాన్స్పోర్టరుగాలుగా గుర్తించి వారి కార్ లో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాక్కెట్ల నిషేదిత గంజాయిని స్వాదిన%శీ% చేసుకోవడమైనది. ఎ3)విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను సప్లయర్ వద్ద 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, ఎ6)మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ రికవరుకు కు ఎక్కువ మొత్తానికి అమ్మదానికి వెళ్తుండగా పోలీస్ వారు పట్టుకోవడమైనది. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి ఎ1-సరిన్ కుమార్ స్నేహితులైన ఎ -4 హైదరాబాద్ కు చెందిన ఎండి ఫీరోజ్ ఎ 5) హైదరాబాద్ కు చెందిన సంతోష్ పైలెట్లులు ఇట్టి గంజాయి వాహనానికి ఇన్నోవా కారును పైలట్ వాహనంగా గా కూడా పెట్టుకున్నారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.పట్టుబడిన నిందితులపై ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 250/2025,వండర్ సెక్షన్వండర్ సెక్షన్8(సి) ఆర్/ డబ్ల్యూ 20బి డబ్ల్యూ(%ఱఱ%)(సి), 27(ఎ),29యాక్ట్ క్రింద సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనం మారుతి షిఫ్ట్ కారు నెం : ఏపీ 09 బీవీ 5868,మరియు నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు/నగదు: రెండు సెల్ ఫోన్ లు, జియో రూటర్ మరియు, %=ం%.4000 రూపాయల నగదును కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఇద్దరు నిందితులు అరెస్ట్ చేయడమైనది,మరో నలుగురు పరారీలో వున్నారు.అరెస్ట్ అయినవారిలో ఎ1 పై గతములో రెండు ఎన్ డి పి ఎస్ కేసులు కూడా కలవు. పట్టుబడిన నిందితుల వివరములు

ఎ 1). హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్ (ట్రాన్స్పోర్టర్)

ఎ 2). బెల్లంపల్లి కి చెందిన బాబర్ ఖాన్ (ట్రాన్స్పోర్టర్)

పరారీలో ఉన్న నిందితుల వివరములు

ఎ3). విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను ( సప్లయర్)

ఎ4). హైదరాబాద్ కు చెందిన ఎండీ ఫీరోజ్ (పైలట్)

ఎ5). హైదరాబాద్ కు చెందిన సంతోష్ (పైలట్)

ఎ6). మహారాస్ట్రా నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ (రిసీవర్)

వాహన తనిఖీలలో పాల్గొన్న అధికారులు.

టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గోడౌన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



సూర్యాపేట అక్టోబర్ 12 ప్రజావేదిక న్యూస్

సూర్యాపేట జిల్లా పెన్ పహడ్ మండలం చిదెళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు స్వయంగా పరిశీలించారు.. గోడౌన్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు..గోడౌన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు..నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు..

# జూనియర్ అసిస్టెంట్ల సర్వీస్ క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

**-జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసిన**

**సీసీఎల్ఏ : టీజీజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి హర్షం వ్యక్తం**



హైదరాబాద్:

జూనియర్ అసిస్టెంట్ల సర్వీసు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. వారి సర్వీసు క్రమబద్ధీకరణపై కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది.

జూనియర్ అసిస్టెంట్ల నియామకం జరిగి రెండేండ్లు గడిచినా ఇప్పటి వరకు సర్వీసు క్రమబద్ధీకరణపై స్పష్టత లేదు. వారి క్రమబద్ధీకరణపై రెండేండ్లుగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీతో పాటు పలు సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. ఈ క్రమంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. బదిలీ ద్వారా నియామకం అయిన జూనియర్ అసిస్టెంట్ కేడర్‌కు తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 యొక్క రూల్ నెం.16 (సీ) (ఐఐ) వర్తిస్తుందని మార్గదర్శకాల్లో తెలియజేశారు. బదిలీ ద్వారా నియామకం కాబడిన ఉద్యోగులకు ఒక సంవత్సరం ప్రొబేషన్ ఉంటుందని కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాలలో స్పష్టంగా తెలిపారు.

ఉద్యోగుల జేఏసీ హర్షం

జూనియర్ అసిస్టెంట్ల సర్వీసు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇవ్వడం పట్ల తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి, డీసీఏ జనరల్ సెక్రటరీ కెతావత్ రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి వి.బిక్షం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్, సెక్రటరీ మంద మకరందు ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.

ప్రజావేదిక
PRAJA VEDICA TELUGU DAILY
సోమవారం
13 అక్టోబర్ 2025

# వరంగల్, నల్లగొండలో
# ఇంక్యూబేషన్ కేంద్రాలు

**'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం : మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి**



హైదరాబాద్: వరంగల్, నల్లగొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగాగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు.

రీసెర్చ్‌ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దేశరాజధానిలో రాత్రిపూట ప్రత్యేక గస్తీ



వరంగల్ లో దుకాణం తెరవండి

హైదరాబాద్: దేశరాజధానిలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. శనివారం రాత్రివేళ ఢిల్లీ వ్యాప్తంగా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో కానిస్టేబుళ్ స్థాయి నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీలోని సివిల్ లైన్, డిఫెన్స్ కాలనీ, ఐటీం, ఇతర ప్రాంతాల్లో ఈ ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించినట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సదరన్ రేంజ్) ఎస్.కె. జైన్ మీడియాకు తెలిపారు. ఈ తరహా పెట్రోలింగ్ ప్రతి నెల చివరి రోజుల్లో నిర్వహిస్తామని, దేశరాజధాని భద్రతా చర్యల్లో భాగంగా పలు తనిఖీలు చేపడుతామని, నగర సరిహద్దుల్లో మొదలుకొని పలు కీలక ప్రాంతాల్లోవాహనాల తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు."ప్రతి నెలా, ఢిల్లీ పోలీసులు అన్ని స్థాయిల అధికారులు క్షేత్రంలో ఉండేలా సాధారణ గస్తీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం 4 గంటల నుంచి గస్తీ నిర్వహించి. ఢిల్లీ అంతటా దాదాపు 45 పికెట్లను ఏర్పాటు చేశాం. ఈ ప్రత్యేక గస్తీలో భాగంగా ముఖ్యంగా రాత్రిపూట అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పసిగట్టడమే మా ప్రధాన లక్ష్యం' అని ఎస్.కె. జైన్ చెప్పారు.

# బిహార్ ఎన్డేయే కూటమిలో లుకలుకలు








హైదరాబాద్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి షెడ్యూల్ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగ్గా, 14న ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో రాష్ట్రంలో కీలక కూటములైన ఎన్డీఏ (%చీణూ%), ఇండియా (%×అ౧ఋ%) లు సీట్ల పంపకంపై దృష్టి సారించాయి. అయితే బిహార్‌లోని ఎన్డీయే కూటమిలో జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ), బీజేపీ, హెచ్ఏఎం, ఎల్జేపీ (రామ్ విలాస్), ఆర్ఎల్ఎం పార్టీలు భాగస్వామ్యంగా ఉన్నాయి. కూటమి ఏర్పడి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో సీట్ల పంపకాలపై

**కూటమిలో విభేదాలు తలెత్తినట్టు తెలుస్తోంది.**

కూటమిలోని హిందూస్థానీ అవామీ మోర్చా (హెచ్ఏఎం), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పార్టీలు సీట్ల పంపకంపై అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. సీట్ షేరింగ్‌పై ఎన్డీయే నాయకులు శనివారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే మిత్రపక్షమైన హెచ్ఏఎం చీఫ్ జితన్ రామ్ మాంఝీ ప్రతిపాదించిన సీట్ల పంపకం ప్రతిపాదనను తిరస్కరించినట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి. అయితే ఆదివారం సీట్ల కేటాయింపుపై ప్రకటన చేస్తామని బీజేపీ తెలిపింది. ఎన్డీఏలో చర్చలు విఫలమైతే, మాంఝీ స్వతంత్రంగా 15 నుంచి 20 సీట్లకు పోటీ చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ఇదే జరిగితే ఎన్డీయేకు షాక్ తగిలినట్టేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఎన్డీయేలో మరో భాగస్వామ్య పార్టీ అయిన ఎల్జేపీ సైతం సీట్ల పంపకంపై వెనక్కి తగ్గడం లేదని తెలుస్తోంది. గతంలో 20 నుంచి 22 సీట్లకు ఓకే చెప్పిన ఆ పార్టీ నేత చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం 25 సీట్లు కావాలని పట్టుబట్టారు. అయితే ఆయన పార్టీలోని మరికొందరు నేతలు ఏకంగా 40 సీట్లు అడుగుతున్నట్టు సమాచారం. దీంతో ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకం జటిలంగా మారింది. నేడు మరోసారి ఎన్డీయే నేతలు సమావేశమై దీనిపై చర్చించనున్నారు.

# గుడ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే



హైదరాబాద్:

హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్

సాధారణంగా గుడ్డును సంపూర్ణ ఆహారం అంటారు. రోజుకు ఒక్క గుడ్డైనా సరే తినాలంటారు. గుడ్డులో అధిక మోతాదులో పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్లు, సెలెనియం, ఐరన్ వంటి ఖనిజాలు గుడ్డులో లభిస్తాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది. చర్మ, జుట్టు సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తుంది. ఎన్నో పోషక విలువలున్న గుడ్డును సరిగా నిల్వ చేసుకోకపోతే త్వరగా పాడైపోతాయి. అలా పాడవ్వకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే ఏం చేయాలో చూద్దాం.సాల్మొనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉన్నప్పుడు ఎక్కువగా ఉంటుంది. ఫ్రిజ్‌లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది.. అందుకే వీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు. కోడి గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపకూడదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పైకి, వెడల్పు తక్కువ భాగాన్ని కిందికి వచ్చేలా ఉంచాలి. గుడ్ల పైన పెంకుపై కొద్దిగా నూనె రాసి పెడితే, 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి. టిష్యూ పేపర్లలో చుట్టి నిల్వ చేసుకున్నా ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.

# బెంగాల్‌లో వైద్యవిద్యార్థిపై లైంగిక దాడి..ముగ్గురు అరెస్ట్

హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్
స్పోర్ట్స్ మ్యాచ్ టిక్కెట్లు కొనండి
వరంగల్ లో దుకాణం
తెరవండి
హైదరాబాద్ రియల్ ఎస్టేట్



హైదరాబాద్:పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని అసన్‌సోల్-దుర్గాపూర్ పోలీస్ కమిషనరేట్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన బాధితురాలు, దుర్గాపూర్‌లోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో సెకండియర్ చదువుతోంది. శుక్రవారం రాత్రి స్నేహితుడితో డిన్నర్‌కు వెళ్లగా, బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించారు. స్నేహితుడిని బెదిరించి పంపించి, యువతిని సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే, బాధితురాలి ఫోన్‌కు తమ మొబైల్ నుంచి కాల్ చేశారు. ఈ ఫోన్ నంబర్ ఆధారంగానే పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. మొదట ఆ నంబర్‌కు సంబంధించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, మిగతా నలుగురి వివరాలు తెలిశాయి. ఈ ఘటన జరిగిన ప్రాంతం దట్టమైన అడవి కావడంతో అక్కడ సీసీటీవీ కెమెరాలు కూడా లేవు. దీంతో పోలీసులు బైక్‌లు, డ్రోన్ల సహాయంతో మిగతా ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# ఈనెల 16న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం

**హైదరాబాద్** :రాష్ట్ర మంత్రిమండలి ఈనెల 16న సమావేశంకానుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించాలని గతంలో కేబినెట్ నిర్ణయించింది. అయితే వరదలు, బీసీ రిజర్వేషన్ల హడావిడి తదితర కారణాలతో కొంతకాలంగా ఈ సమావేశాలు జరగలేదు. కాగా ఈనెల 16న కేబినెట్ సమావేశం జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో ప్రధానంగా ఎస్ఎల్బీసీ సొరంగం పనులు ప్రారంభించడంపై చర్చించే అవకాశం ఉంది. దీనితో పాటు వివిధ ప్రాజెక్టుల అంచనాలు పెంచడం, మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు, తమ్మిడిహట్టి వద్ద నిర్మాణం, సమ్మక్క-సారక్క ఆనకట్ట, దేవాదుల ఆరో ప్యాకేజీ వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. కేబినెట్‌కు సమర్పించే అవకాశాలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో చర్చించారు. గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం, టీ-ఫైబర్ విస్తరణ, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీకి సంబంధించిన అంశాలు మంత్రివర్గ భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.చర్చించాల్సిన అంశాలపై సీయం సమావేశం : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఇందులో మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనం, ధాన్యం సేకరమ, ఎస్ఎల్బీసీ సొరంగం పనుల పునఃప్రారంభం తదితర కీలకాంశాలపై చర్చించి నిర్ణయం తీసుకనే అవకాశం ఉంది. మంత్రిమండలి సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్?రెడ్డి శనివారం తన కార్యాలయ అధికారిలతో సమావేశం అయ్యారు.ప్రముఖ ప్రాజెక్టులపై చర్చ : మెట్రో రైలు ప్రాజెక్టు నిర్వహణ సంస్థ ఆ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నందున దాన్ని ప్రభుత్వ పరిధిలోకి తేవడం, గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం, టీ-ఫైబర్ విస్తరణ, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీకి సంబంధించిన అంశాలను మంత్రివర్గ సమావేశం ఎజెండాలో చేర్చారు. వివిధ ప్రాజెక్టుల అంచనాలు పెంచడం, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు, తుమ్మిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం, సమ్మక్క-సారక్క ఆనకట్ట, దేవాదుల ఆరో ప్యాకేజీ వంటి అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది. మంత్రిమండలికి నివేదించాల్సిన అంశాలను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి అధికారులతో చర్చించి ఖరారు చేశారు.మెట్రో స్వాధీనానికి అడుగులు : మెట్రో మొదటి దశను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అంశంపై ఈ నెల 16న జరిగే రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ మేరకు అధికారులు క్యాబినెట్ నోట్?ను సిద్ధం చేస్తున్నారు. మెట్రోకి ఉన్న రూ.13 వేల కోట్ల రుణాల బదిలీ, రూ. 2 వేల కోట్ల ఈక్విటీ చెల్లింపునకు సర్కారు ముందుకొచ్చింది. ఈ ప్రక్రియను తదుపరి దశకు తీసుకెళ్లేందుకు న్యాయ, ఆర్థిక పరమైన అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. వీటితోపాటు చట్టబద్ధంగా సాగాల్సిన ప్రక్రియపై సర్కారు దృష్టి పెట్టింది. ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన అంశం కావడంతో మంత్రిమండలి ఆమోదం తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. క్యాబినెట్?లో ఆమోదించాక ఈ విషయాన్ని తెలుపుతూ కేంద్రానికి మరోసారి రాష్ట్ర ప్రభుత్వం లేఖను పంపనుంది. మంత్రిమండలిలో మెట్రో రైలు నిర్వహణ, ఇతర ముఖ్యమైన అంశాలు చర్చకొచ్చే అవకాశం ఉంది.

# వారు నన్ను టార్గెట్ చేశారు



**నిజామాబాద్ , అక్టోబరు 12:** సోషల్ మీడియాలో తనను కొంతమంది టార్గెట్ చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామిఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా తాను ఎంతో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ కులం ఆధారంగా కుట్రలు, విమర్శలు చేస్తున్నారని వాపోయారు. ఆదివారం) నిజామాబాద్‌లో మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొని ప్రసంగించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కొంతమంది రెచ్చగొట్టి విమర్శలు చేయించారని ఆందోళన వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచిపేరు వస్తోందని విమర్శలు చేసున్నారని చెప్పుకొచ్చారు. లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. లక్ష్మణ్ వచ్చినపుడు తాను వెళ్ళిపోతున్నానని అనటం అబద్ధమని పేర్కొన్నారు. తాను మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ విమర్శలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తనకు మంత్రి పదవిపై మోజు లేదని స్పష్టం చేశారు. లక్ష్మణ్‌ని రాజకీయంగా ప్రోత్సహించింది కాకనే అనే విషయం మర్చిపోతున్నారని తెలిపారు. తనమీద ఎందుకు ఇంత ఈర్ష అని..తాను అందరితో కలిసి కట్టుగా ఉంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# కీలక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ 2 పేరు మార్పు

**సూర్యాపేట జిల్లా** :తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దివంగత నాయకుని సేవలను కొనియాడుతూ, కీలక ప్రకటనలు చేశారు.దివంగత నేత సేవలకు అంకితం.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ ప్రాంతానికి గోదావరి జలాలు అందుతున్నాయంటే దానికి ప్రధాన కారణం రాంరెడ్డి దామోదర్ రెడ్డే అని అన్నారు. నల్గొండలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టడానికి దామన్న చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. దామన్న సేవలకు నివాళిగా.. ఎస్సారెస్పీ-2 (శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండో దశ) కు ఆర్డీఆర్ (రాంరెడ్డి దామోదర్ రెడ్డి) అని పేరు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నామకరణానికి



సంబంధించిన ఉత్తర్వులు (జీవో) 24 గంటల్లోనే విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు.తుంగతుర్తి ప్రాంత ప్రజల కోసం, ముఖ్యంగా సాగునీటి సమస్య పరిష్కారం కోసం దామోదర్ రెడ్డి ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీటిని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా దామన్న కృషి వెనుక ఉందని ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి ఆకస్మిక మరణం పట్ల ఏఐసీసీ నేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. దామన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అండగా ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా తగిన అవకాశం కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారుఇదిలా ఉండగా.. సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన ఆయన, గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధి తో బాధపడ్డారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు

# రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత భక్తుల ఆందోళన



**సిరిసిల్ల:** వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆలయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం అభివృద్ధి కోసం.. దర్శనలు నిలిపి వేస్తారా అంటూ నిలదీశారు. మరోవైపు రాజన్న ఆలయం ముందు భక్తులు, బీజేపీ నేతల ఆందోళన దిగారు. ఆలయం మూసివేసి రాజన్న భక్తులను అవమానిస్తున్నారా.. అని మండిపడ్డారు. గుడిలో దర్శనాల నిలిపివేతపై అధికారులు పూర్తిగా క్లారిటీ ఇవ్వలేదని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆలయ ఈవోతో బీజేపీ నేతల వాగ్వవాదానికి దిగారు. దర్శనలు నిలిపివేయలేదని ఈవో నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల దర్శనాల కోసం భీమేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారికి సమర్పించే ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, నిత్యకల్యాణం, చండీహోమం తదితర మొక్కులు చెల్లించుకునేందుకు భీమేశ్వర సన్నిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీరాజరాజేశ్వర ఆలయంలో కేవలం ఏకాంత సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ అధికారులు పూర్తిగా సమాచారం ఇవ్వలేదని భక్తులు, బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు.

# సైబర్ కేటుగాడిపై పీడీ యాక్ట్ తెలంగాణలో ఇదే మొదటిసారి

**నిజామాబాద్:** సైబర్ నేరాలపై తెలంగాణ కఠిన వైఖరి అవలంభిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఓ సైబర్ నేరస్థుడిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ ప్రయోగించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ పీడీ యాక్ట్ కేసు నమోదైంది. హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన కోలనాటి నాగశివ (36) అనే యువకుడిపై ఈ కేసు సీపీ పోతరాజు సాయిచైతన్య తెలిపారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా.. పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని చెంచల్‌గూడ జైలుకు తరలించినట్లు వెల్లడించారు. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సీపీ సాయి చైతన్య. ఈ మేరకు ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు.ఉద్యోగాలు ఇప్పిస్తానని.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొంత మంది నిరుద్యోగ యువతకు కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నాగశివ నమ్మబలికాడు. అనంతరం వారిని లావోస్, థాయిలాండ్ దేశాలకు పంపించేవాడు. అక్కడికి వెళ్లిన తర్వాత వారి పాస్ పోర్టులు స్వాధీనం చేసుకుని చట్ట విరుద్ధమైన సైబర్ మోసాలకు



పాల్పడేలా బలవంతంగా పని చేయించేవాడు. ఈ కేసులో నాగశివ ప్రధాన నిందితుడని పోలీసులు తెలిపారు.ఈ సైబర్ గ్యాంగ్ అంతర్జాతీయ స్థాయిలో నేరాల చేస్తోందన్నారు. గ్యాంగ్‌కు సూత్రధారి అయిన కోలనాటి నాగశివపై సెప్టెంబర్ 13న పీడీ యాక్టు-1986 చట్టం, కింద అరెస్ట్ చేసి.. చంచల్ గూడా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచి జారీ చేసిన పీడీ యాక్ట్ ఆర్డర్‌కు తెలంగాణ ప్రభుత్వం కన్ఫర్మేషన్ ఇస్తుందని సీపీ సాయి చైతన్య వెల్లడించారుఅలాంటి వారిపై కఠిన చర్యలు..నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీపీ సాయిచైతన్య వార్నింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడుతున్న వారు ఎవరైనా.. ఎంతటి వారైనా వదిలిపెట్టమ ని వార్నింగ్ ఇచ్చారు. మట్కా, గుట్కా, గ్యాంబ్లింగ్ వంటి నేరాలతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు తమ పద్ధతులను మార్చుకోవాలని హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి.. పౌరులు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు సీపీ.ప్రస్తుతం.. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని గల అన్ని పోలీస్ స్టేషన్లలో నేరస్థుల వివరాలను బయటకు తీయాలని సీపీ సాయి చైతన్య ఆదేశాలు జారీ చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని, శాంతికి భద్రతలకు భంగం కలిగించే వారి కదలికలపై నిఘా పెట్టామని వెల్లడించారు. రానున్న రోజుల్లో అలా వ్యవహరించే వారిని కూడా.. పీడీ యాక్ట్ కిందికి తీసుకు వస్తామని హెచ్చరించారు..

# శ్రీకాంత్ అయ్యంగార్‌పై మా అసోసియేషన్‌కు ఫిర్యాదు



**హైదరాబాద్:** ప్రముఖ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై మా అసోసియేషన్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిర్యాదు చేశారు. అనంతరం శ్రీకాంత్ అయ్యంగార్‌పై బల్మూరి వెంకట్ విమర్శలు గుప్పించారు. (శనివారం) సైబర్ క్రైమ్‌లో శ్రీకాంత్ అయ్యంగార్‌పైన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, మహాత్మా గాంధీని విమర్శిస్తూ. సోషల్ మీడియాలో ఉద్దేశ్య పూర్వకంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎంతో మంది మనోభా వాలు దెబ్బతినేలా ఆయన మాట్లాడుతున్నారని ఆరోపించారు.శ్రీకాంత్ అయ్యంగార్ చేసిన వ్యాఖ్యలతో ప్రజలు గ్రూపులుగా విడిపోయి కొట్టుకునే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. ఫాదర్ ఆఫ్ ది నేషన్‌పైన ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మా అసోసియేషన్‌ను కోరినట్లు చెప్పారు. మా అసోసియేషన్ శ్రీకాంత్ అయ్యంగార్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు గుర్తుచేశారు. సినిమా పెద్దలు అందరూ శ్రీకాంత్ అయ్యంగార్ చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే.. పెద్ద హీరోలు శ్రీకాంత్ అయ్యంగార్ వ్యాఖ్యలపై స్పందించి, ఆయనపై చర్యలు తీసుకోవాలని బల్మూరి వెంకట్ పేర్కొన్నారు. అనంతరం మా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శివ బాలాజీ మాట్లాడుతూ.. ఫ్రీడం ఆఫ్ స్పీచ్ ఈరోజుల్లో ఫ్యాషన్ అయ్యిందని తెలిపారు. మా అసోసియేషన్‌కు డిసిప్లినరీ కమిటీ ఉంది.. దానిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అలాగే మా కమిటీ మీటింగ్ పెట్టి.. త్వరలోనే చర్యలు తీసుకుంటామని శివ బాలాజీ స్పష్టం చేశారు.


# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కు షాక్ బరిలోకి టీఆర్ఎస్ పార్టీ

**హైదరాబాద్** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నాకొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్.. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ప్రత్యర్థిని చిత్తు చేసేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగం టి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో ఆయన భార్య మాగంటి సునీత గోపీనాథ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది బీఆర్ఎస్. ఇప్పటికే బీఆర్ఎ స్ అభ్యర్థి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అంత సాఫీగా సాగుతున్న సమయంలో బీఆర్ఎస్‌కు ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. జూబ్లీహిల్స్ బరిలో తెలంగాణ రక్షణ సమితి- డెమొక్రటిక్ (టీఆర్ఎస్-డీ) అనే పార్టీ బరిలోకి దిగింది. దీంతో బీఆర్ఎస్‌కు డ్యామేజ్ జరుగుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చింది టీఆర్ఎస్- డీ పార్టీ. ఈ ఉప ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని టీఆర్ఎస్- డీ పార్టీ అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడించారు. శనివారం



(అక్టోబర్ 11) బషీర్?బాగ్ ప్రెస్ క్లబ్లో పార్టీ జెండాతో పాటు వెబ్?సైట్?ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా లోగో రూపకల్పన చేశామని తెలిపారు. టీఆర్ఎస్- డీ కొత్త జెండా.. తెలంగాణ ప్రతిబింబం అని అన్నారు. కాగా, జూబ్లీహిల్స్‌లో తమ అభ్యర్థిగా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ గట్టి పోటీ ఇస్తుందని నరాలసత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ దళంలో టెన్షన్..జూబ్లీబిల్స్ ఉపఎన్నికల్లో టీఆర్ఎస్- డీ పార్టీ ఎంట్రీతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గట్టి పోటీ ఇస్తున్నారు. ఇప్పుడు టీఆర్ఎస్ కూడా రావడంతో.. బీఆర్ఎస్ పార్టీలో గుబులు మొదలైంది. ఎందుకంటే.. టీఆర్ఎస్ పార్టీ జెండా, పేరు ఒకేలా ఉండటం పార్టీ శ్రేణులను కలవర పరుస్తోంది. చాలా మంది ఓటర్లకు బీఆర్ఎస్ కంటే ఎక్కువగా టీఆర్ఎస్ అనే తెలుసు. ఇక టీఆర్ఎస్- డీ జెండా కూడా గులాబీ రంగులో ఉండటంతో.. ఓటర్లు తికమక పడే అవకాశం ఉంది. గతంలో కారును పోలిన రోడ్డు రోలర్, రోటీ మేకర్ సింబల్స్‌తో స్వతంత్ర అభ్యర్థులు బరిలోకి దిగితే.. గులాబీ ఓటుబ్యాంకుకు గండి పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా అలా జరిగి ఓట్లు చీలితే.. బీఆర్ఎస్‌కు నష్టం తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక వేళ టీఆర్ఎస్ పార్టీకి.. కారును పోలిన గుర్తు కేటాయిస్తే.. నష్టం తప్పదని అంటున్నారు. దీంతో ఈ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్-డీ పార్టీ ఏ మేర ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# ఒకే ఇంట్లో 43 ఓట్లు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటు చోరీ



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇటీవల ఓటరు కార్డులను పంపిణీ చేసి ప్రలోభ పెట్టగా.. తాజాగా మరో బాగోతం బయటపడింది. ఒకే ఇంట్లో 43 ఓట్లను నమోదు చేయించడం వెలుగులోకి వచ్చింది.జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని యూసుఫ్‌గూడ ప్రాంతంలోని బూత్ నంబర్ 246లో ఒకే ఇంట్లో 43 ఓట్లను నవీన్ యాదవ్ నమోదు చేయించాడని తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుమారు 200 నుంచి 300 వరకు ఓటరు కార్డులను పంపిణీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై ఎన్నికల కమిషన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి సమయంలో ఓటు చోరీలో భాగంగా నవీన్ యాదవ్ దొంగ ఓట్లను నమోదు చేయించినట్లు బయటపడటం కలకలం రేపింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడం పట్ల తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటు చోరీపై ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఏమో ఆందోళనలు చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీకి పాల్పడటంపై మండిపడుతున్నారు.

# మంత్రి లక్ష్మణ్‌కు నాపై ఎందుకంత ఈర్ష్య

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామి హాట్ కామెంట్స్ చేశారు. మంత్రి లక్ష్మణ్ ఎందుకు తనను టార్గెట్ చేసి విమర్శిస్తున్నాడో అర్థం కావడం లేదని అన్నారు. లక్ష్మణ్‌కు నాపై ఎందుకంత ఈర్ష్య అని ప్రశ్నించారు. కష్టపడి పనిచేస్తున్న నాపై కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్లూరు లక్ష్మణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయనను రాజకీయాల్లో ప్రోత్సహించిందే తన తండ్రి వెంకటస్వామి అని చెప్పారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌లో జరిగిన మాలల గర్జన వల్ల మాలల్లో ఐక్యత పెరిగింది. దేశంలో ఒక సామాజిక వర్గానికి చెందిన సభ అంత పెద్దగా జరగటం ఇదే మొదటిసారి. మాలల కోసం పోరాటం చేస్తుంటే కొందరు కుట్రలతో సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే



ప్రయత్నం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 18 శాతానికి పెంచాలని తీర్మానం చేశాం, కానీ అలా జరగలేదు' అన్నారు.'రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరిగింది. పోరాడితేనే ఫలితాలు వస్తాయి. దేశంలో ఇంకా కులవివక్ష ఉంది. మాల ఉద్యోగులకు వేధింపులు తప్పటం లేదు. మంత్రిగా నా పని నేను చేసుకుంటూ పోతున్నా. ఆయన నా మీద కావాలనే విమర్శలు చేస్తున్నారు. మంత్రి లక్ష్మణ్ అంశంలోనూ అనవసరంగా నా పేరు ప్రచారం చేశారు. మంత్రి లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది కాకా. మంత్రి లక్ష్మణ్ కావాలనే నా మీద విమర్శులు చేస్తున్నారు' అని వివేక్ ఆరోపించారు.